విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 17 అక్టోబరు 2025 8 పేజీలు

ఇండియన్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం ఎర్ర చెరువు పల్లెలో 200 కోట్లతో నిర్మించిన ఇండియన్ ఆయిల్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంటును దేశ ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. 200 కోట్లు తో నిర్మించిన ఈ ప్లాంట్ 18 హెక్టార్లు విస్తరించి ఏడాదికి 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 7.2 లక్షల మందికి గ్యాస్ సరఫరా చేయనున్నది. ఆంధ్రప్రదేశ్లోని నాలుగు జిల్లాలు, తమిళనాడు రెండు జిల్లాలు

2లో

నీవా నది పరివాహక ప్రాంతాల ప్రజల..

ఇబ్బందులు తొలగిస్తాం

▶ నీవానది వరద ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ , ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు : నీవా నదికి వరదలు వచ్చినా.. పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి నగరంలోని నీవా నది పరివాహక ప్రాంతాలైన తోట పాలెం ఎటివార, దోభీ ఘాట్, వీరభద్ర కాలనీ, తేనబండ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సంతపేట లిల్లీ బ్రిడ్జి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. నదికి అవతల ఉన్న కుటుంబాలతో మాట్లాడారు. సంతపేట విజయలక్ష్మి కాలనీ నుండి రోడ్డు సౌకర్యం కల్పించి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం వీరభద్ర కాలనీలో పర్యటించి స్థానికంగా దెబ్బతిన్న కల్వర్టరును పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలు, విద్యార్థులతో మాట్లాడారు. నీవా నదిపై వంతెన నిర్మించాలని వారు కోరగా.. వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాత్కాలిక చర్యల్లో భాగంగా తేనబండ నుంచి సంతపేట విజయలక్ష్మి కాలనీ వరకు ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేసి బాగు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

వార్త 2లో

కైగల్‌కు మహర్దశ

● కైగల్ దుముకురాళ్ల జలపాతం అభివృద్ధి పనులకు ప్రభుత్వం స్వీకారం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి బైరెడ్డిపల్లిమండల పరిధిలోని కైగల్ దుముకురాళ్ల జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయాలని జిల్లా టూరిజం శాఖ అధికారులు సంకల్పించారు. తాజాగా టూరిజం జిల్లా అధికారి నరేంద్ర కుమార్ స్వయంగా జలపాతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, అవసరమైన మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలపాతాన్ని సందర్శించే పర్యాటకులకు మరింత అనుకూలంగా

2లో

విద్యార్థులు వృత్తివిద్యా నైపుణ్యం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-కుప్పం: ద్రావిడవర్సిటీలో ఇనోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిఎస్సీ కంప్యూటర్స్ బి బి ఏ ,బీకాం కంప్యూటర్స్ కు చెందిన విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటెన్షిప్ ప్రోగ్రాం యొక్క వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గవర్నమెంట్ విప్ ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు వృత్తివిద్యా నైపుణ్యాన్ని పెంపోందించుకోవడానికి ఇండస్ట్రియల్ ట్రైనింగ్స్ అండ్ ఇంటర్నిషిప్ ఉపయోగకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కిరణ్ కుమారు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ వర్ధిని, అకడమిక్ డీన్ కేశవ మూర్తి ,వైస్ ప్రిన్సిపాల్, కృష్ణమూర్తి, తెదేపా నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియన్ ఎల్పిజి బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) కర్ణాటకలో ఒక జిల్లాలో ఉన్న 80 మంది గ్యాస్ పంపిణీదారుల ద్వారా 7.2 లక్షల మంది వినియోగదారులకు సేవలందిస్తుంది. ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం ప్రత్యక్ష ప్రసారంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం

(మొదటి పేజీ తరువాయి) లిల్లీ బ్రిడ్జిని పరిశీలించాం. ఈ వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ ప్రతిపాదనలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా నీవా నది వరదలతో ఇబ్బందులు పడ్డ వీరభద్ర కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నిత్యవసర సరుకులతో కూడిన బ్యాగును అందించారు. బియ్యం, పప్పులు, ఉప్పు, కూరగాయలు, దుప్పటితో కూడిన బ్యాగులను 500 కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, వెంకటేష్ యాదవ్, పచ్చప్ప, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, నగర, తెలుగు మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కైగల్ దుముకురాళ్ల జలపాతం కు ప్రభుత్వం స్వీకారం

(మొదటి పేజీ తరువాయి) ఉండేలా పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా బైరెడ్డిపల్లి – కుప్పం జాతీయ రహదారి నుంచి జలపాతానికి దారి తీసే మార్గాన్ని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే,శివలింగం వరకు రహదారి నిర్మాణం, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్లు, వర్షాకాలంలో ఆశ్రయం పొందే దుకు షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్ర మాలపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక అందించి, త్వరలోనే అవసరమైన నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. జలపాతం వద్ద మౌలిక సదుపాయాలు మెరుగవ్వడం వల్ల పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, ఇందుకోసం ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో ఈ పర్యాటక ప్రదేశాన్ని రాష్ట్రంలోని ప్రముఖ టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అధికా రుల దృష్టికి తీసుకెళ్లానని ఆయన తెలియజేశారు. దీనిని బట్టి చూస్తే ఒకవైపు బెంగ ళూరు చెన్నై జాతీయ రహదారి లింకు బస్తాండు బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో పదుతు న్న తరుణంలో కైగల్ జలపాతాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడం వల్ల మండలానికి మహర్దశ ప్రారంభమైనట్లు తెలుస్తుంది. గతంలో కూడా ఈ ప్రదేశాలలో ప్రముఖ సంస్థల వారు వారి అభివృద్ధి కార్యక్రమాలను ఈ మండలం నుండే చేయదలిచారు. కానీ ఇప్పుడు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చూస్తుంటే నియోజకవర్గంలో బైరెడ్డిపల్లి మండల కేంద్రం అనేక రంగాలలో ముందుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

"క్షేత్రస్థాయిలో పంటలను పర్యవేక్షించిన డాక్టర్ ఏ.రామకృష్ణారావు"

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో చిత్తూరు జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఏ రామకృష్ణారావు క్షేత్రస్థాయి సందర్శించడం జరిగినది, ఈ సందర్భంగా ప్రత్యేకించి మిరప పంటను సందర్శించడం జరిగినది.ప్రస్తుతం మిరప పంటలో రసం పీల్చు పురుగులు, తామర పురుగులు పంటను ఆశించి నష్టం కలగజేస్తున్నట్లు గమనించడం జరిగిందని,రసం పీల్చు పురుగుల నివారణకు గాను రైతులకు ఈ క్రింది వ్యవసాయ సూచనలు చేయడం జరిగినది . ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ వేప నూనె పదివేల పిపిఎం లకు లీటరు నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని ఎక్కరానికి పది నుంచి 20 పసుపు,నీలిరంగు జిగురు అట్టలను పొలంలో పెట్టుకోవాలని,అవసరాన్ని బట్టి రసాయన పురుగుమందులైన ఈమిడా క్లోప్రిడ్ 0.4 మిల్లీలీటర్లు లేదా ఎసిట మిప్రిడ్ 0.2 గా లేదా దయోమిథాక్సం 0.2 గ్రాములు లీటరుకు కలిపి పిచికారి చేసుకోవాలని,రైతులకు సూచించారు.మిరపలో ఆశించే కాండం మరియు కాయ తొలిచే పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఎకరానికి 20 చొప్పున పెట్టుకోవాలని ఆయన తెలియజేశారు. మండల స్థాయి వ్యవసాయకారులను సమావేశపరిచి, పైన తెలిపినటువంటి సలహాలను సూచనలను మండల స్థాయి వ్యవసాయాధికారులు రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులందరికీ తెలియజేయవలసిందిగా డాక్టర్ రామకృష్ణారావు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ క్రమంలో బైరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం వి ఏ ఏ మధు, రైతులు పాల్గొన్నారు సలహాలకు సూచనలకు చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కోఆర్డినేటర్ జిల్లా ఏరువాక కేంద్రం.మొబైల్ నెంబర్ 9866021756కు సంప్రదించవలసినదిగా ఆయన తెలియజేశారు.

వాహన వినియోగదారులకు గొప్ప అవకాశం

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర – చంద్రగిరి: సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పై గురువారం చంద్రగిరి లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పథకంలో భాగంగా ప్రజల్లో పన్ను చెల్లింపుపై అవగాహన, నూతన జీఎస్టి వల్ల వినియోగదారులకు కలిగే లాభాలను గురించి అవగాహన కల్పించేందుకు తిరుపతి జీఎస్టీ శాఖ మరియు ప్రాంతీయ రవాణా శాఖ సంయుక్తంగా చంద్రగిరిలోని టవర్ క్లాక్ వద్ద ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ పాల్గొని మాట్లాడుతూ వాహనాలపై జీఎస్టీ పన్ను గతంలో 28 శాతం ఉండేదని ఇప్పుడు అది 18 శాతానికి తగ్గడం వాహన వినియోగదారులకు గొప్ప అవకాశముందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పన్నులు సక్రమంగా చెల్లించడం ద్వారా దేశ అభివృద్ధికి లో భాగస్వాములు కావాలని తెలిపారు. అలాగే తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నూర్జహాన్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ పథకంలో భాగంగా జీఎస్టీ శాఖ గత నాలుగు వారాలుగా పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మరియు వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా శాఖతో కలిసి గురువారం ఆటోమొబైల్ డీలర్లు, లాజిస్టిక్స్ రంగ ప్రతినిధులు, ఆటోమొబైల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రజల్లో పన్ను చెల్లింపు అవగాహన కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు పి. శ్రీనివాసరావు, ఎ. మోహన్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు సక్కూరి ధనంజయరెడ్డి, చంద్రగిరి టూ వీలర్ షోరూమ్స్ యజమానులు పాల్గొన్నారు.

విజయవాడ కోర్టులో చెవిరెడ్డిని కలిసిన చంద్రగిరి నేతలు

- బెయిల్ రావాలని దుర్గమ్మకు మొక్కులు
- బెయిల్ పిటీషన్ పై రేపటికి వాయిదా పడ్డ వాదనలు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : అక్రమ లిక్కర్ కేసులో 120 రోజులుగా జైలులో నిర్బంధానికి గురైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. రిమాండ్ పొడిగింపులో భాగంగా గురువారం జైలు నుంచి విజయవాడ ఏసీబీ కోర్టుకు హాజరైన చెవిరెడ్డిని పాకాల, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు మండలాలకు చెందిన పార్టీ నేతలు కలుసుకున్నారు. జైలు నుంచి కోర్టు ఆవరణకు చేరుకున్న చెవిరెడ్డి అక్కడకు చేరుకున్న పార్టీ నేతలు అందరినీ ఆత్మీయంగా పలుకరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం చెవిరెడ్డితో సరదాగా మాట్లాడుతూ ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. అనంతరం చంద్రగిరి నియోజక వర్గంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి చెవిరెడ్డి ఆరా తీశారు. దుర్గమ్మకు నేతల మొక్కు..చెవిరెడ్డి బెయిల్ పిటీషన్ పై గురువారం వాదనలు జరగడంతో బెయిల్ మంజూరు కావాలని విజయవాడ శ్రీ కనకదుర్గమ్మను మొక్కుకున్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాలను చెవిరెడ్డి కి అందజేశారు.

"హెల్మెట్ - ప్రాణ రక్షక కవచం"

విశాలాంధ్ర -తిరుపతి : ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమం.. తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు,ఈ రోజు తిరుపతి ట్రాఫిక్ పోలీస్ వారు విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం అగ్నిమాపక కేంద్ర వద్ద నిర్వహించారు.– ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధారణ ప్రాముఖ్యత, ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం మరియు వాటి పాటింపు అవసరం, జీబ్రా లైన్ వద్ద పాదచారుల ప్రాధాన్యత, అలాగే ట్రాఫిక్ నియంత్రణ విధానాల గురించి విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించడమైనది.– విద్యార్థులు రహదారిపై ప్రయాణించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు ఎదురయ్యే ప్రమాదాలు మరియు జరిమానాల గురించి కూడా అవగాహన ఇచ్చారు.సురక్షిత ప్రయాణం కోసం "హెల్మెట్ ప్రాణ రక్షక కవచం" అనే సందేశాన్ని అందజేశారు.– ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సంజీవకుమార్ పి. విజయలక్ష్మి, మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ రవాణా విభాగంలో..

ఘనంగా ఆయుధపూజ

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: టీటీడీ రవాణా శాఖ విభాగంలో ప్రతి ఏటా నిర్వహించే ఆయుధపూజ గురువారం ఉదయం తిరుపతి లోని స్థానిక వర్క్‌షాపులో సాయంత్రం తిరుమల డిపోలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోరవాణా విభాగం జీఎం శేషారెడ్డి, డీఎం లక్ష్మీ ప్రసన్న, పలువురు విభాగాధిపతులు, తిరుపతి–తిరుమల డిఐ లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీటీడీ రవాణా విభాగం లోని దాదాపు 340 వాహనాలు, 90 ద్విచక్ర వాహనాలకు వివిధ పుష్పాలు, తోరణాలతో అలంకరించి ఆయుధపూజను ఘనంగా నిర్వహించారు. శ్రీవారి నమూనా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో..

సేవ్ ది గర్ల్ చైల్డ్ అవగాహన

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల లో 'సేవ్ ది గర్ల్ చైల్డ్ ' ' ఆడబిడ్డను సంరక్షించండి' అవగాహన కార్యక్రమం సివిల్ సర్జన్ ఆర్ఎమ్ఓ. డా.రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, సూపరింటెండెంట్ డా.ప్రమీలా దేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ప్రమీలా దేవి మాట్లాడుతూ, ఆడబిడ్డల శాతం తగ్గిపోవడం ఆందోళనకరమని, వారిని చదివించి స్వావలంబన దిశగా నడిపించడం సమాజ ప్రగతికి దోహదం చేస్తుందని అన్నారు. డా. రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ఆణిముత్యమని, వారిని కాపాడి ప్రోత్స హించాలని సూచించారు.డా. అనంతనిర్మలమ్మ మాట్లాడుతూ, ఈనాటి ఆడబిడ్డ రేపటి స్త్రీమూర్తి అని, ఆడబిడ్డ, మగబిడ్డ తేడా లేకుండా సమాన హక్కులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఠాగూర్, డా. శ్రీనివాసులు, రేడియాలజీ వైద్యులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్ డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, స్టాఫ్ నర్సులు, కౌన్సిలర్లు, నర్సింగ్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండి లెక్కింపు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధీనంలో ఉండు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమం గురువారం రోజున ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. మూడు నెలలకు సంబంధించిన గుండె లెక్కింపు ప్రారంభించారు. కొన్ని లెక్కిం పు ద్వారా నాలుగు లక్షల 71 వేల 410 రూపాయలు ఆదాయం సమకూరిం దని ఆలయ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. ఈ నగదును ఇండియన్ బ్యాంకు లోని టీడీపీ అకౌంట్ కు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గోవిందరాజు స్వామి అనుబంధ ఆలయ సూపర్డెంట్ నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో విజిలెన్స్ గార్డ్ కృష్ణారెడ్డి ఆలయ సిబ్బంది చెంగప్ప సెక్యూరిటీ శ్రీకాంత్ వాహనం బేరర్లు నరేంద్ర కళ్యాణ్ శ్రీధర్ చింటూ సాయి కృష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పుంగనూరు: జిఎస్టి తగ్గింపు పై అవగాహన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని పట్టణంలోని ముడప సర్కిల్ నుండి గోకుల్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపు అనే కార్యక్రమం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మన రాష్ట్రం కర్నూలు జిల్లా శ్రీశైలంలో ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మన పుంగనూరు ప్రాంతంలో జిఎస్టి తగ్గింపు పై అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు సుమారు 99 వస్తువులపై ఈ జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే 0.1 నుండి 0.5 శాతం వరకు ఉన్నదన్నారు. దీనివలన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 20000 రూపాయలు ఆధా కావడం జరుగుతుందన్నారు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఈ జీఎస్టీ తగ్గింపు చేయడం జరిగిందన్నారు ప్రజలంతా జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు జిఎస్టి తగ్గింపు చేయడమే కాకుండా రాష్ట్రానికి గూగుల్ లాంటి పెద్ద పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ తీసుకుని రావడం జరిగిందన్నారు. దీనివలన రాష్ట్రంలో ఉన్న యువతకు వేల ఉద్యోగాలు రావడం జరుగుతాయన్నారు ఇంత అభివృద్ధి చేస్తున్న ప్రతిపక్ష వైసిపి పార్టీ సోషల్ మీడియాలో తమ సొంత సాక్షిలో అసత్య కథనాలు రాస్తూ ప్రభుత్వ పనితీరును విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట కల్తీ మద్యం తయారైతుంటే దానిని రాష్ట్ర ప్రభుత్వమే పట్టుకొని వారిపై చర్యలు చేపట్టడం జరిగిందన్నారు కానీ వైయస్సార్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం సరఫరా అవుతుందని దీనివలన ప్రజలంతా చనిపోతున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నార న్నారు. ఆ కల్తీ మద్యం తయారు చేస్తున్న వారు కూడా వైయస్సార్ పార్టీకి చెందిన వారిని సిట్ దర్యాప్తు సంస్థ తేల్చడం జరిగిందన్నారు. అయినను మా ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు గానీ వైసీపీ చేసే అసత్య ప్రచారాలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోయే ఎన్నికల నాటికి రాష్ట్రంలోవైసిపి పార్టీ కనుమరుగు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి పట్టణ 5 మాన్ కమిటీ సభ్యులు సయ్యద్ సుహేల్ భాష శ్రీకాంత్ మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం షామీర్ సద్దాం హుస్సేన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్ మోహన్ రెడ్డి దినేష్ రామయ్య పోలీస్ గిరి గంగాధర్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ పొగడాల రమణ బిజెపి నాయకులు జగదీష్ రాజు అయుబ్ ఖాన్ నరసింహులు రాజారెడ్డి మల్లికా తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురు వారం మాజీ మంత్రి, ప్రస్తుత సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు ముక్కంటి శేష వస్త్రంతో సన్మాని ంచి... స్వామివారి జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి. ఏఈవో మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, తనిఖీ అధికారి సుదర్శన్, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మండలంలోని అక్కుర్తి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి అక్కుర్తి గ్రామానికి చేరుకుని సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవే ..జీవిత ఆశయం

– డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమాజ సేవే తన జీవిత ఆశయమని ప్రముఖ సంఘం సేవకులు, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు చెప్పారు. సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలం గోవిందప్పకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 70మందికి గురువారం ఆయన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు వంటి సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... తాను గత కొన్నేళ్లుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండ లాల్లో వేలాది మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తు న్నానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. తాను పేద కుటుం బంలో జన్మించినందున... పేద విద్యార్థుల కష్టాలు తెలుసన్నారు. విద్యతో పేదరికం జయించవచ్చన్నారు. అందుకే పేద విద్యార్థులను తాను ప్రోత్సహిస్తున్నానని కోటేశ్వరబాబు తెలిపారు. గోవిందప్పకండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తునన్నారు. ఈ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటే శ్వరరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చలముని, స్వరూప, పవిత్ర, విశాలాంధ్ర తొట్టంబేడు విలేకరి పురుషోత్తం, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ ఫలాలు అందివ్వకుంటే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సూపర్ జీఎస్టీ 2.0 ఫలాలు ప్రజల దరిచేరనీయకుంటే కఠిన చర్యలు తప్పవని శ్రీకాళహస్తి మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చిన్నారెడ్డి సంయుక్తంగా హెచ్చరించారు. స్థానిక శరవణ ఆటోమొబైల్స్ కార్యాలయంలో గురువారం శ్రీకాళహస్తిలోని ఆటోమొబైల్స్ డీలర్స్ కు సూపర్ జీఎస్టీ-2.0పై అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశ ప్రజలపై రూ.2 లక్షల కోట్ల మేర వస్తు, సేవా పన్ను మినహాయింపు దక్కుతుంద న్నారు. మోటారు వాహనాల రంగంలో జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గిందనీ, తద్వారా వాహనాల కొనుగోళ్లు ఊపందు కోనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆటోమొబైల్స్ డీలర్స్ దుకాణాల వద్ద తగ్గిన జీఎస్టీ వివరాల ధరల పట్టికను ఉంచాలని ఆదేశిం చారు. పాత ధరలనే అమలు చేస్తే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. వాహనం కొనుగోలు చేసిన రోజునే తాత్కాలిక రిజిస్ట్రేషన్ జరగాలనీ, హెల్మెట్ కూడా విక్రయించాలనీ, ఆ నిబంధనలు పాటించని వారి డీలర్షిప్‌ను రద్దు చేస్తామని ఎంవీఐ దామోదర్ నాయుడు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటోమొబైల్స్ డీలర్స్ ప్రసాద్ రెడ్డి, మురళీ కృష్ణారెడ్డి, హీరో షోరూం మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య , వివిధ షోరూంల నిర్వాహకులు, వాహన వినియోగదారులు,తదితరులు పాల్గొన్నారు.

అమ్మ దొంగా...! ఇదేం పనయ్యా...?

విద్యుత్ స్తంభం ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు - ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ చిత్రం చూడండి. శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు సమీపంలో అయ్యంగారి బేకరి పక్కనే ఉన్న దుకాణ సముదాయమిదీ. ఇది మీరు బాగా గమనిస్తే... మీకు ఇక్కడో అద్భు తం కనబడుతుంది. విద్యుత్ శాఖ వారు నాటిన విద్యుత్ స్తంభం ఆక్రమించి ఏకంగా శ్లాబ్ వేసేశాడు. దాని చుట్టూ నాలుగు దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెకు ఇచ్చాడు. ఇక్కడ ఇండియన్ ప్రొవిజన్స్, అమీన్ చికెన్ సెంటర్, లోకేష హెయిర్ స్టైల్, సంగం డెయిరీ అనే దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పట్టణ నడిబొడ్డున విద్యుత్ స్తంభం ఆక్రమించి... అక్రమ నిర్మాణాలు చేసినా... అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారు. దురదృష్టం కొద్దీ ఏదైనా ప్రమాదం జరిగితే అంతే సంగతులు. శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు వద్ద పాతవ రదయ్యపాళెం రోడ్డు అసలే ఇరుకుగా ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ ప్రాంతంలో ఉదయం నుంచి రాత్రి వరకు విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇలాంటి రద్దీ ప్రాంతంలో కొందరు దుకాణదారులు రోడ్డు ఆక్రమించారు. తమ వ్యాపారం కోసం దుకాణాలను ముందుకు జరిపారు. ఈ కార ణంగా ఆర్టీసీ బస్టాండు వద్ద తరచూ ట్రాఫిక్ స్తంభించి పోతోంది. ఈ విషయం పోలీసులకు, పురపాలక శాఖ, రోడ్లు భవనాల శాఖ, అధికారులకు తెలుసు.అయినా వారు సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా పొరబాటున దుకాణం ముందు ద్విచక్ర వాహనం ఒక్క నిమిషం నిలిపినా... దుకాణ దారులు దౌర్జన్యానికి దిగుతూ...దాడులు చేస్తున్నారు. దీని కథ పక్కన పెడితే... తొట్టంబేడు మండలంలో ఓ పాఠశాలలో సీని యరు రికా ర్డు అసిస్టెంటుగా పని చేస్తున్న ఓ వ్యక్తి ఆర్టీసీ బస్టాండు వద్ద కొంత రోడ్డు పోరంబోకు ప్రభుత్వ స్థలం ఆక్రమిం చాడు. ఈ స్థలంలో దుకాణాలు నిర్మించాడు. ఈ దుకాణాలను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నాడు. ఒక్కో దుకాణం నుంచి నెలకు రూ.. 10వేలు వరకు అద్దె రూపంలో వసూలు చేస్తున్నాడు. అదీ ఈయన విద్యుత్ స్తంభం ఆక్రమించి శ్లాబ్ వేయడం గమనార్హం. ఈ అక్రమం అంద రూ చూస్తు న్నప్పటికీ... ఎందుకో ఏ శాఖ వారు చర్యలు తీసు కోవ డం లేదు. విద్యుత్ స్తంభం ఆక్రమించి శ్లాబ్ వేస్తే... ఆ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ప్రాణాలు పోయిన తరువాత వీరు స్పందిస్తారేమో..? ఉన్నతాధికా రులు ఇకనైనా స్పందించి ఈ ఆక్రమణలు తొలగించాల్సి ఉంది.

మద్యం నాణ్యత పరిశీలనకే "సురక్ష యాప్"

- శ్రీకాళహస్తి ఎక్సైజ్ సీఐ లావణ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మద్యం నాణ్యత పరిశీలనకే ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను అవసరమైన వారు వినియోగించుకోవచ్చని శ్రీకాళహస్తి ఎక్సైజ్ సీఐ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేస్తూ శ్రీకాళహస్తి ఎక్సైజ్ పరిధిలోని కేవీబి పురం, బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, శ్రీకాళహస్తి, ఏర్పేడు పరిధిలో ఉన్న షాప్ నిర్వాహకులు ప్రతి సీసా స్కాన్ చేయాల్సి ఉందని ఆ తర్వాతే వినియోదారులకు విక్రయించాలని స్కాన్ కానీ మద్యం సీసాలు అమ్మకూడదని అమ్మకాల్లోనూ రోజువారి స్వచ్ఛతను పరిశీలన తప్పనిసరి అని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన సురక్ష యాప్ గురించి వివరిస్తూ ప్రతి మద్యం సీసా పై ఉండే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మద్యం తయారీ షాపు వివరాలతో పాటు అన్ని వివరాలు తెలుస్తాయన్నారు. నకిలీ మద్యం అయితే "నాట్ ఫౌండ్" అని వస్తుందని ఆ సమాచారాన్ని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. అదేవిధంగా మద్యం షాపుల్లో నకిలీ మద్యం అమ్మకాలకు తావు లేకుండా రోజువారి స్వచ్ఛత పరిశీలన విధానం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇకపై శ్రీకాళహస్తి పరిధిలోని పై మండలాల్లో పేర్కొన్న మద్యం షాపులు, బార్లు ,ఇన్ హౌస్ ఎస్టాబ్లిష్మెంట్లు ,ప్రతి సీసాను స్కాన్ చేసిన తర్వాతే వినియోగదారులకు విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి మద్యం షాపులు బార్ నిర్వహించేవారు ఇక్కడ విక్రయించే మద్యాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేసి దాని స్వచ్ఛత నాణ్యతను నిర్ధారించాం అని బోర్డులు పెట్టాలని ప్రతి సీసా కచ్చితంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి ఆ తర్వాతే విక్రయించాలని సీసాపై సీల్ మూత ,హోలోగ్రామ్ పరిశీలించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే మద్యం విక్రయించాలని సమయపాలన నకిలీ మద్యం సీసాల్లో నీళ్లు నింపినట్లు గుర్తిస్తే షాపులను సీజ్ చేయడంతో పాటు నిబంధనల మేరకు లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. నకిలీ మద్యం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగదారులు వినియోగించుకోవాలని సిఐ లావణ్య కోరారు.

ధన్వంతరి జయంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తమ కులదైవం అయిన ధన్వంతరి జయంతిని నాయిబ్రాహ్మ ణులు జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కోరారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 18వ తేదీ శనివారం తిరుపతి నగరంలోని గాంధీ భవన్‌లో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని సుమారు వెయ్యిమంది నాయిబ్రాహ్మణులతో నాదస్వరం, డోలు విద్వాంసులతో శోభాయాత్ర, కచేరీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, టీటీడీ చైర్మన్ బీఆర్ న ఆయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన నాయిబ్రాహ్మణులు తమ డోలు, నాదస్వరంతో తిరుపతిలో జరిగే ధన్వంతరి జయంతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ వెస్ట్ క్లబ్స్ సేవ కార్యక్రమాలలో భాగంగా ప్రతి నెలపేద వృద్ధులు కి ఫల సరుకులు ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్విరావు మాట్లాడుతూ ఈ పెర్మినెంట్ ప్రాజెక్ట్ కి మరికొంత ఫండ్ ని సేకరించి ఇంకొంత మంది కి కూడా పంపిణీ చేయాలి అన్నారు .ఈ కార్యక్రమం లో వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్. సుధాకర్ , టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ . శ్రీనివాస్ యాదవ్ , ట్రెజరర్స్ గోపినాథ్ రెడ్డి , . ప్రసాద్ , క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ . మురళి నాయుడు ,పాస్ట్ జోన్. గురునాథం , పాస్ట్ ప్రెసిడెంట్. స్వామి , పాస్ట్ ప్రెసిడెంట్ రవీంద్ర రెడ్డి , విజయ భాస్కర్ రెడ్డి , హరి కృష్ణ , కావేరి , తదితరులు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా ప్రకటించిన జీఎస్టీ 2.0తో ప్రజల జీవితాల్లో మార్పు

- పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్

- పూతలపట్టులో సూపర్ జీఎస్టీ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పూతలపట్టు : కేంద్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన "జీఎస్టీ 2.0" ప్రజల జీవితాల్లో గణనీ యమైన మార్పులను తీసుకురానుందని పూతలపట్టు శాసనస భ్యులు మురళీమోహన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పూతలపట్టు మండల కేంద్రంలో రవాణా శాఖ అధికారులు శివకుమార్,రాజేష్‌ల ఆధ్వర్యంలో మోటారు వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ " ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అంతకముందు కూటమి నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిం చారు. అనంతరం మండల కేంద్రంలోని వాణిజ్య సముదాల వద్దకు వెళ్ళి కొనుగోలు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ తగ్గింపు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కరపత్రాలను పంచి పెట్టారు. ఈ ర్యాలీలో రైతులు, చిన్న వ్యాపారులు, మార్కెట్ యార్డులు వాహన డ్రైవర్లు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడు తూ... సూపర్ జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు. గత 15 రోజులుగా పూతల పట్టు నియోజకవర్గ వ్యాప్తంగా కరపత్రాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, చర్చల ద్వారా సూపర్ జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలియజేశారు. సూపర్ జీఎస్టీ అనేది సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే సంస్కరణ అని, రైతు ఉత్పత్తులు, చిన్న వ్యాపార రవాణా వాహనాలకు దీని వల్ల నేరుగా లాభం చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల గౌరవాన్ని నిలబెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, నాయకులు గుంటూరు మురళి, చిరంజీవి, గొడగుచింత దాము మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల అధికారులు, వాహనదారులు పాల్గొన్నారు.

మొబైల్ యాప్ ద్వారా..

శ్రీనిధి రుణాలను చెల్లించుకోవచ్చు

విశాలాంధ్ర-సత్యవేడు: స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న శ్రీనిధి రుణాలను ఇకపై మొబైల్ యాప్ ద్వారా సులువు పద్ధతిలో చెల్లించుకోవచ్చునని సత్యవేడు గ్రామీణ అభివృద్ధి సంస్థ(వెలుగు) ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ చెప్పారు.గురువారం దాసుకుప్పం గ్రామంలో శ్రీనిధి క్లస్టర్ మేనేజర్ ఆదిల్ భాష ఆధ్వర్యంలో శ్రీనిధి పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా దాసుకుప్పం గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాసవిహారి హాజర య్యారు.ఈ సందర్భంగా డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘం సభ్యులు తీసుకుంటున్న శ్రీనిధి రుణాలకు ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులు లేవన్నారు.పైగా శ్రీనిధి ద్వారా సభ్యులు 10000 రుణం తీసుకుంటే ఏడాదికి 608 రూపాయలు వడ్డీ కలుపుకొని నెలకు 887 రూపాయలు వాయిదా పద్ధతిలో చెల్లించాలన్నారు.అలాగే 50 వేల రూపాయలు రుణానికి 5,977 రూపాయలు వడ్డీ కలుపుకొని రెండేళ్లలో నెలకు 2349 రూపా యలు వాయిదా పద్ధతిలో చెల్లించాలన్నారు. ఒక లక్ష రూపా యలు రుణానికి వడ్డీ18,075 రూపాయలతో 36 నెలలకు గాను నెలకు 3,313 రూపాయలు వాయిదాలు చెల్లించాలన్నారు.ఈ నేపథ్యంలో శ్రీనిధి రుణాలు చెల్లింపులు బ్యాంకుల వద్దకు పరుగులు తీయకుండా మొబైల్ యాప్ ద్వారా చెల్లించుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించదన్నారు.తదనంతరం శ్రీనిధి గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ పుల్లయ్య,సంఘ మిత్రులు నాగమణి,మంజుల,ధన పలువురు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో..

1154 ఎకరాలకు అందనున్న హంద్రీనీవా జలాలు

ఈ ప్రాజెక్టుకు 126 కోట్ల బడ్జెట్ ను ఆమోదిస్తూ జీవో విడుదల చేసిన కూటమి ప్రభుత్వం

ఫలించిన చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని కృషి

విశాలాంధ్ర - చంద్రగిరి: నాడు హంద్రీనీవా జలాలు చంద్రగిరి మండలానికి తేవాలనే సంకల్పంతో జి.ఒ.నం.390 – 04/06/2018 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు హంద్రీనీవా కాలువ పనులకు ఆమోదం తెలిపినా 2019 తర్వాత గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆగిన హంద్రీనీవా ప్రాజెక్ట్ పనులు. నాటి టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్ధి నేటి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్ట్ ను తిరిగి ప్రారంభించాలని పలు మార్లు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, మరియు మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ ఈ ప్రాజెక్ట్ పనులుకు 126 కోట్ల బడ్జెట్ ను ఆమోదిస్తూ జీవోను విడుదల చేయడం జరిగింది. హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ నుంచి లిఫ్ట్ మరియు గ్రావిటీ పైపుల ద్వారా మూలపల్లి చెరువు, కొండ్రెడ్డి కండ్రిగ చెరువు, కణితమడుగు చెరువు, నాగపట్ల చెరువు మీదుగా కళ్యాణి డ్యాంకి ఏడాదిలో 120 రోజులు నీటి సరఫరా చేసి ఇందులో భాగంగా 1154 ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ మరియు తిరుమల తిరుపతి నగరాలకు త్రాగునీరు అందించాలని ప్రణాళిక. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రివర్యులు నారా లోకేష్ బాబుకి, ఇరిగేషన్ శాఖా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడుకి మరి ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానికి ధన్యవాదాలు తెలియచేశారు.

పుత్తూరులో స్ప్రైసీ టెలీ ఫిల్మ్స్ డాన్స్ పోటీలు

విశాలాంధ్ర-పుత్తూరు: స్ప్రైసీ టెలీ ఫిల్మ్స్ పుత్తూరు వారి ఆధ్వర్యంలో డాన్స్ పోటీలు మరియు ప్రత్యేక షోలను నవంబర్ 8, 9 తేదీలలో పుత్తూరు ఏఎంసీ కళ్యాణమండపంలో నిర్వహించనున్నారు. నవంబర్ 8వ తేదీన డాన్స్ పోటీలు జరుగుతాయి, నవంబర్ 9వ తేదీన సెలెక్ట్ చేసిన డాన్సర్ల ప్రత్యేక షో మరియు బహుమతులు ప్రదానం చేయబడతాయి. కార్యక్రమంలో సీనియర్, జూనియర్, గ్రూప్ విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి. ప్రతి విభాగంలో మొదటి, రెండవ, మూడవ స్థానాలకు బహుమతులు మరియు పాల్గొన్న ప్రతి డాన్సర్‌కు గోల్డ్ మెడల్, సర్టిఫికేట్ ఇవ్వబడతాయి. పోటీలో సినీ డాన్స్, జానపద పాటలకు మాత్రమే పరిమితం చేయబడింది. డ్రెస్, లిప్ మోవ్, స్టెప్పింగ్ కోసం ప్రత్యేక మార్కులు ఇచ్చే ఉంటాయి. తుది నిర్ణయం జడ్జీల ఆధీనంలో మాత్రమే ఉంటుందని వివరాల కోసం 72888 55557, 74831 09357 లో సంప్రదించాలని తెలిపారు.

రూ.2 కోట్లతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పురపాలక సంఘమునకు బి.పి.యస్-2019 యల్.ఆర్. యస్-2020 గాను విడుదల చేసియున్నా రూ.2 కోట్లు రూపాయలతో సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో పలు అభివృద్ధి పనులుచేయడం కోసం గురువారం శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి అనంతరం జరిగిన శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు, రెండు కోట్ల రూపాయలతో డ్రైన్లు ,రోడ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాపలకను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సి ఎస్ చైర్మన్ ఏజీ. కిషోర్, టిడిపినేతలు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పచ్చవ మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'పొగాకు వద్దు ఆరోగ్యం ముద్దు'

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం రాచ కండ్రిగ గ్రామం, స్కూల్ నందు విద్యార్థులతో కలిసి, ఏఎన్ఎం కవిత, ఎం ఎల్ హెచ్ పి నిఖిల, స్కూల్ హెడ్మాస్టర్ కుమార్ స్వామి, అంగన్వాడి టీచర్ సుగుణ, ఆశా వర్కర్ వాణి. వాళ్లందరి సమక్షంలో విద్యార్థులతో కలిసి 'పొగాకు వద్దు ఆరోగ్యం ముద్దు' అనే స్లొగన్స్, వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పొగాకు వల్ల కలిగే అనారోగ్య సమస్యలు ను కవితల ద్వారా అందరికీ గట్టిగా వినిపించేలా వివరిస్తూ... ధూమపానం ఒక వ్యసనం. జీవితాలను చేయును నాశనం. ధూమపానం లేని కుటుంబం ఆనందాలను వెదజల్లే బృందావనం. విద్యార్థులు పోస్టర్లు, నినాదం చేయడం జరిగింది. దీనివల్ల సమాజంలో కూడా అవగాహన వస్తుందని తెలియజేశారు. పొగాకు వ్యసనం వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతాయో తెలియజేసేలా విద్యార్థులతో చిన్న నాటికలు వేయించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం, విద్యార్థులు మరియు యువత పొగాకుకు దూరంగా ఉండేలా ప్రేరేపించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం.

కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మె చేస్తాం

- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య
- నవంబరు 3న రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపు
- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన నాయకులు

విశాలాంధ్ర-పుత్తూరు: గత ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి అనేక సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధం నవంబర్ 3 తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు మున్సిపాలిటీలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సమ్మెకు సంబంధించి సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి శేఖర్ సతీష్ వారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ సమ్మె నోటీసును మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు జీతాల పెంపు, మున్సిపల్ కార్మికులు చనిపోయిన వారి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం,

ఔట్సోర్సింగ్ కార్మికులను అప్కాస్ కింద చేర్చడం డైలీ వేజ్ కింద పని చేస్తున్న కార్మికులను అవుట్సోర్సింగ్ కింద తీసుకురావడం, నగరపాలక సంస్థల్లో, మున్సిపాలిటీల్లో, నగరి పంచాయతీల్లో 2011 ప్రకారం జనాభా జనగణన జరగలేదు కాబట్టి జనాభా నిష్పత్తి ఆధారంగా కార్మికుల సంఖ్య పెంచాలని, మున్సిపల్ కార్మికులకు 30 శాతం పిఆర్సి ప్రకటించాలని, మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి ఇంజనీరింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నవంబర్ 3న సమ్మెకు పిలిపించిందని నగరి మున్సిపాలిటీ పరిధిలో కూడా సమ్మెను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి కోశాధికారి శేఖర్ నాయకులు నాగరాజు సతీష్ చిన్నురాసు సుబ్రహ్మణ్యం రాజేష్ ఎల్లమ్మ విమల వెంకటమ్మ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు కేసులో పోలీసుల అత్యుత్సాహం

- టిడిపి నేతలపై నింద మోపే కుట్ర - టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్ ఆరోపణ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన కేసులో టిడిపి నేతలను ఇరికించేందుకు వెదురుకుప్పం పోలీసులు వికృతంగా ప్రవర్తించారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముగ్గురు కానిస్టేబుళ్లు అరుణ్ అనే యువకున్ని అదుపులోకి తీసుకుని తప్పుడు సాక్ష్యం చెప్పించే ప్రయత్నం చేశారని చెప్పారు. పోలీసులు మాజీ డిప్యూటీ స్పీకర్ నారాయణ స్వామి, వైసిపి నుంచి టిడిపిలో చేరిన కోవర్టులతో చేతులు కలిపి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.సోమవారం రాత్రి తిరుపతిలో నివాసం ఉన్న దేవళంపేట యువకుడు అరుణ్ ను వెదురుకుప్పం పోలీసులు అదుపులోకి తీసుకొని తీవ్రంగా కొట్టి తప్పుడు సాక్ష్యం చెప్పించే ప్రయత్నం చేశారని చెప్పారు. టిడిపి నేతలు కిషన్ చంద్, సతీష్ నాయుడు ప్రేరణతో తాగి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినట్టు చెప్పాలని బెదిరించారు. కాళ్లకు గొలుసులు వేసి,కిటికీలకు బంధించి చితక వాడారని అన్నారు. అలాగే కింద పడుకోబెట్టి వీపుపై కర్రతో తీవ్రంగా కొట్టారని చెప్పారు. కుటుంబ సభ్యుల ప్రమేయంతో బుధవారం పోలీసులు వదిలిపెట్టారని చెప్పారు. గురువారం ఆయువకుడు తిరుపతి రుయా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ కుట్ర వెనక మాజీ డిప్యూటీ సీఎం నారాయణ, వైసిపి నుంచి టిడిపిలో చేరిన కోవర్టుల హస్తం ఉందని ఆరోపించారు. పోలీసులు 10 లక్షలు తీసుకుని ఈ దారుణానికి వడివికట్టారని ప్రజలు అంటున్నారని చెప్పారు. ఉన్నతాధికారులు నేరానికి పాల్పడిన పోలీసులపై కేసు పెట్టి కుట్ర వెనక ఎవరు ఉన్నారో వివరాలు రాబట్టాలని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

పదోతరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల విధ్యార్థులకు ఆంగ్లభాషలో, అన్ని అంశాలపై ప్రభుత్వ పరీక్షల లో అవసరమైన మేర లోతైన అవగాహన సామర్థ్యం పెంపొందించుకొనే ఉద్దేశ్యంతో గురువారం బోధన సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి తన అవాగాహన పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గూడూరు పట్టణ నివాసి, పోలీసు అధికారి శనగ మస్తానయ్య తమ స్వంత నగదుతో విద్యాసామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త, పొడి చెత్త సేకరణపై గ్రామస్తులకు అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణాత్మక కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు పంచాయతీల ద్వారా తడి చెత్త పొడి చెత్త సేకరణ జరుగుతున్నదని, స్వయం సహాయక సంఘాల లీడర్లు, వివో లీడర్లు, వివోఏలు వివో ఆర్గనైజర్ అసిస్టెంట్లు వివో సమావేశాలలో మరియు, సంఘ సమావేశాలలో అందరు మహిళలకు ఈ విషయమై అవగాహన కలుగజేయాలని ఎంపీడీవో బాలాజీ, డిఆర్పి మోహన్ సూచించారు. వివో లీడర్లు సంఘ మిత్రులతో పంచాయతీ కార్యదర్శులతో కలసి ఇంటింటి నుండి ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమాల అమలు గురించి చర్చించారు. పంచాయతీ కార్యదర్శులు అంజనీ దేవి గీతాంజలి బాలాజీ రాజేష్ జనార్దన్ రెడ్డి రిజ్వాన వివో ఏలు జగన్ జానకి నీలవేణి పార్వతమ్మ కరుణ కొండయ్య రామయ్య, తడి చెత్త పొడి చెత్త సేకరణ స్వచ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించి జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన సీఆర్పీలు లక్ష్మీపార్వతి శివరాణి పాల్గొన్నారు. ప్రత్యేక సమావేశాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రసార మాధ్యమాల ద్వారా గ్రామస్తులందరికీ ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త సేకరణ గురించి అవగాహన కలిగించి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ గురించి అందరికీ తెలియజేయాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం సంతవేలూరు గ్రామంలోని హరిజనవాడ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యపై డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు డిప్యూటీ ఎంపీడీఓను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలు మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా హరిజనవాడలో త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వివరించారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ వెంటనే స్పందించి, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి వెళ్లి బోర్లు, పైపులైన్ స్థితి, నీటి నిల్వ ట్యాంకులు పరిశీలించిన ఆయన,త్రాగునీటి సరఫరా పునరుద్ధరణకు గ్రామ కార్యదర్శికి తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.సంతవేలూరు సచివాలయం ను సందర్శించి, అక్కడి రికార్డు లను పరిశీలించి, సిబ్బంది కి పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలు అధికారుల తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

దేశంలో దళితులపై దాడులు అధికమవుతున్నాయి

తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు చింతామోహన్

విశాలాంధ్ర-సత్యవేడు: దేశంలో ఇటీవల దళితులపై దాడులు అధికమవుతున్నట్టు తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు చింతామోహన్ ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మాజీ ఎంపీ చింతామోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతా మోహన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైన దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతమన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా ఎందరో సేవలు అందించిన వారిపై గత 75 ఏళ్లలో ఎన్నడూ కూడా ఇలాంటివి జరగలేదన్నారు.దళితుడైన ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దానికి పాల్పడడం భారతదేశ అఖండత్వానికి అపకీర్తిగా ఆయన అభివర్ణించారు. అలాగే హర్యానాలో కూడా ఆంధ్రుడైన దళిత డిజిపి కి వేధింపులు అధికం కావడం వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఆయన ఆరోపించారు.దీంతో పాటు దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని తగులు పెట్టిన ఘటన హేయమన్నారు. కర్నూలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన కోసం 1700 కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఖర్చు చేయడం రాజకీయ ప్రాబల్యం కోసమే అన్నారు. ఉత్తరప్రదేశ్లో బిజెపి ప్రభుత్వం ఉన్న ఇలాంటి దుబార ఖర్చులు జరగలేదన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. నిత్యావసర వస్తువులు ఏవి కూడా ధరలు తగ్గినట్టు కనిపించడం లేదన్నారు. కేవలం కార్లు ధరలు తగ్గినట్టు చెబుతున్న అది సంపన్నులకే ప్రయోజనం తప్ప, పేదోలకి కాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం, నరేంద్ర, భాష, కుమార్, అంకమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

టపాకాయల దుకాణాల పరిశీలన

విశాలాంధ్ర-రేణిగుంట: నాలుగు రోజులలో రానున్న దీపావళి పండుగ సందర్భంగా రేణిగుంట పంచాయతీ కార్యాలయం ఆవరణలో విక్రయదారులు ఏర్పాటు చేస్తున్న టపాకాయల దుకాణాలను తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ నేపథ్యంలో దుకాణాలకు సంబంధించిన లైసెన్సులను మరియు దుకాణాలకు మధ్య పాటించవలసిన దూరంను, ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పోలీసులు పాల్గొన్నారు.

కైలాస ధామంలో వెయిటింగ్ హాల్, పరిపాలన భవనం భూమి పూజకు హాజరుకండి



విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రజల సౌకర్యం సభ్యులు పులివర్తి నాని చొరవ తో ఏర్పాటవుతున్న కైలాస దామం లో పరిపాలన భవనం భూమి పూజకు హాజరుకావా లని కైలాస ధామం కమిటీ అధ్యక్షులు, జిల్లా టిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 9.00 – 10.00 గంటల మధ్యలో కైలాస ధామంలో వెయిటింగ్ హాల్ మరియు పరిపాలన భవనం భూమి పూజా కార్యక్రమాన్ని దాతలు చేతులమీదుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కావున కైలాస ధామంకు విరాళం ప్రకటించిన ప్రతి ఒక్కరు, ప్రజలు పై తెలిపిన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ఆయన కోరారు.

పదవులు పొందిన నాయకులకు అభినందనలు

విశాలాంధ్ర-వెంకటగిరి: రాష్ట్రస్థాయి అనుబంధ విభాగాలలో పదవులు పొందిన వెంకటగిరి నియోజకవర్గ నాయకులు బి అనిల్ కుమార్ రెడ్డి కలువాయి స్టేట్ పంచాయతీ రాజ్ సెక్రటరీ చిట్టేటి హరికృష్ణ వెంకటగిరి స్టేట్ మున్సిపల్ వింగ్ సెక్రటరీ పి.దశరథ రామిరెడ్డి డక్కిలి స్టేట్ పబ్లిసిటీ వింగ్స్ సెక్రటరీగా జి గోపాల్ యాదవ్ బాలయపల్లి స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ ఎం పిచ్చిరెడ్డి రాపూరు స్టేట్ రైతు విభాగ జాయింట్ సెక్రటరీఎం ఆదిశేషగిరి నాయుడు సైదాపురం స్టేట్ గ్రీవెన్స్ వింగ్స్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు బాలయపల్లి స్టేట్ వాలంటరీ వింగ్ సెక్రటరీ పి సదానంద రెడ్డి వెంకటగిరి రూరల్ స్టేట్ ఆర్టీఐ వింగ్ సెక్రటరీ పదవులు పొందిన వారికి అభినందనలు తెలిపిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అదే విధంగా పార్టీ కార్యకర్తలకు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీ పటిష్టతకు కృషిచేసి ప్రతి ఒక్కరికి వైఎస్సార్సీపీలో సముచిత స్థానం లభిస్తుందని తెలియజేశారు.

వినాయక సదన్‌ను పరిశీలించిన ఈఓ

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం నందు నూతనంగా నిర్మిస్తున్న వినాయక సదన్ నూతనంగా 3,4, అంతస్తుల రూములను కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏ.ఈలు, అరవింద్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు: చిన్నతనం నుండే విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేం దుకు జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తుందని గూడూరు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వేగురు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నందు చెకుముకి సైన్స్ పరీక్షల గోడపత్రికలను జె.వి.వి. ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 35 సంవత్సర ములుగా చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలలో మూఢనమ్మకాలు పోవాలంటే విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల అవగాహన కలగాలని జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ తద్వారా వారి వారి గ్రామాలలో ఈ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తారని చెప్పారు. ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 18 వ తేదీన స్కూల్స్ స్థాయిలో నవంబర్ 1వ తేదీన మండల స్థాయిలో జరుగుతాయని అదే విధంగా మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయికి రాష్ట్రస్థాయికి అర్హత పొందుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, నాగరాజు, చెంచు నారాయణ, శ్రీనివాసాచారి, సురేష్, ఇబ్రహీం, రజనీకాంత్, పవన్ కుమార్, సాయి పాల్గొన్నారు.

మలయాళ స్వామి విగ్రహానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండల కేంద్రమైన ఏర్పేడులో వ్యాసాశ్రమం వ్యవస్థాపకుడు సద్గురు మలయాళ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గురువారం శంకుస్థాపన జరిగింది. ఆశ్రమ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో జరిగే జయంతి ఉత్సవాలకు విగ్రహాన్ని సిద్ధం చేస్తామని పూర్వ విద్యార్థులు తెలి పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి బాలరాజు, సభ్యులు రామయ్య, శివయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మున్సిపల్ పార్కు

మరమ్మత్తులకు గురైన క్రీడా పరికరాలు తాగునీరు, మరుగుదొడ్లు లేక సందర్శకుల పాట్లు

విశాలాంధ్ర-పుత్తూరు: పట్టణంలోని వైఎస్సార్ మున్సిపల్ పార్కు రోజు రోజుకు అధ్వానంగా తయారవు తోంది. ఆహ్లాదాన్ని అందించాల్సిన ఉద్యానవనం సందర్శకులకు సమస్యల వలయంగా మారింది. పిల్లలు ఆడుకొనే జారుడుబండ పెద్ద చిల్లు పడి పిల్లలు గాయాల పాలవుతున్నారు. రెండు ఊయల్లో ఒకటి మరమ్మత్తులకు గురికాగా దానిని పూర్తిగా తొలగించడంతో ప్రస్తుతం ఒక్కటి మాత్రమే పిల్లలకు అందుబాటులో ఉంది. మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు లేకపోవడంతో ఇక్కడికి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస వసతులు లేకపోవడం పట్ల పలువురు దమ్మెత్తిపోస్తున్నారు. పార్కు నిర్వహణ ఇలాగేనా చేసేది అంటూ ప్రశ్నిస్తున్నారు. అలాగే మొక్కలను నీరు పట్టకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. పార్కు నిండా గడ్డి పొదలు పొదలుగా పెరిగిపోవడంతో పాములు సైతం చేరుతున్నాయి. ఇటీవల పార్కులో పామును చూసి తల్లితండ్రులు భయభ్రాంతులకు గురై పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో కొందరు ఆకతాయిలు పార్కులోకి ప్రవేశించి మద్యం సేవించి, పార్కును అపరిశుభ్రంగా తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతగా పార్కు విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి కారణమేంటో అంతుబట్టడం లేదంటూ ప్రజలు తలలు పట్టుకొంటున్నారు.

తాగుబోతుల గుంపులతో విద్యార్థులకు ఇబ్బందులు

పిల్లారపట్టు జంక్షన్ వద్ద పెను ప్రమాదం తప్పింది

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు-తిరుపతి హైవే సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం ఆర్టీసీ బస్సులో తిరిగి తమ ఇళ్లకు వెళ్తున్నారు. అయితే, పుల్లారపట్టు జంక్షన్ వద్ద రోజూ మద్యం తాగి గుమిగూడే వ్యక్తుల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురు వారం సాయంత్రం ఐదు గంటల సమయంలో విద్యార్థులను తీసుకెళ్తున్న ఆర్టీసీ బస్సు వద్ద లారీ ఒక్కసారిగా దూసుకొచ్చింది. అదృష్టవశాత్తూ లారీ డ్రైవర్ పక్కకు వాలడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రాంతంలో తాగుబోతుల గుంపులు రోజువారీగా గుమికూడుతుండడం వలన బస్సు రాకపోకలు అంతరాయం కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకుని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉనికి కోసమే ఈ పాట్లు

పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: వైసిపి నేతలు ఉనికి కోసమే కూటమి ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు అన్నారు. గురువారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై పలువురు టిడిపి నేతలు గంగాధరనెల్లూరు పురవీధుల్లో జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ సుమతి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కుసుమ మరియు మురళి ఆధ్వర్యంలో ఫ్లెక్సీ చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ రేట్లను తగ్గించడంతో దేశంలో అన్న వర్గాలకు వివిధ వస్తువుల ధరలు తక్కువ రేటుకే లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్నాథ్ పాల్గొన్నారు.

వినాయక స్వామి వారి సేవలో గోపాలపురం శాసనసభ్యులు

విశాలాంధ్ర-పూతలపట్టు: వినాయక స్వామి వారిని పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ శాసనస భ్యులు మాదిపాటి వెంకట రాజు దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

'ఏపీ ఎక్సైజ్ సురక్ష'తో నకిలీ మద్యంపై పర్యవేక్షణ

విశాలాంధ్ర -పుత్తూరు: పుత్తూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అధికారి సూచనల ప్రకారం, జిల్లా మొత్తం ప్రాంతాల్లో నకిలీ మద్యం మరియు స్పిరిట్స్‌పై కఠిన తనిఖీలు చేపడుతున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా, ప్రభుత్వ అధికారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష' అనే కొత్త యాప్ ను రూపొందించారు. ఈ యాప్ ద్వారా పుత్తూరు మున్సిపాలిటీ, నారాయణవనం, వడమాల పేట, రామచంద్రాపురం మండలాలలోని లైసెన్స్ ఉన్న దుకాణాలు, నౌకర్ల వద్ద మద్యం అసలు లేదో, నకిలీదేనో తక్షణమే తనిఖీ చేయవచ్చు.ప్రధానంగా, ఈ యాప్ అభివృద్ధి చేయడం ద్వారా నకిలీ మద్యం వాడకం తగ్గించడం, ప్రజా భద్రత పెంపొందించడం, మరియు ఎక్సైజ్ అధికారులు, దుకాణ లైసెన్స్ కలిగిన వ్యాపారులు మధ్య సమగ్ర పర్యవేక్షణను సులభతరం చేయడం లక్ష్యం. పుత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ అధికారులు ప్రజలకు కూడా అప్రమత్తం చేస్తూ, ఎలాంటి అనుమానాస్పద మద్యం కనుగొనబడితే వెంటనే ఆ యాప్ ద్వారా సమాచారం పంపవచ్చునని తెలిపారు.

బూదనం పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ-2

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి2 మహమ్మద్ రవూఫ్ గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల అసెస్మెంట్ రికార్డులు, మధ్యాహ్నభోజన పథకం రికార్డులు పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. విధ్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఆరోగ్య నియమాలను, ఆరోగ్యంగా ఉండేందుకు అవలంబించాల్సిన సూత్రాలను, వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కమ్యూనిటీ అరోగ్య అధికారి ముత్యాలమ్మ, ఆశా వర్కర్ సుజాత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రదానోపాధ్యాయులు ఉషాదేవి, ఉపాద్యాయులు క్రిష్ణప్రసాద్, పద్మశ్రీ ఉన్నారు.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-గుడిపాల: రైతులు పండించిన పంటలను తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారిణి సంగీత సూచించారు. గురువారం మండలంలోని పేయనపల్లి ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి పంట వివరాలు సక్రమంగా నమోదు కావాలని, ఇందుకోసం గ్రామ సిబ్బంది చురుకుగా పని చేయాలని ఆదేశించారు. ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ భవదీప్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిజ తదితరులు పాల్గొన్నారు.

ఇన్వర్టర్ అందచేత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రగతి సేవా సంస్థ, శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా గురువారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేషెంట్లకు ఆపరేషన్ థియేటర్ లో చికిత్స చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా కి ఇబ్బంది లేకుండా ఇన్వర్టర్ అవసరం ఉందని 19 వేల రూపాయలు ఇన్వర్టర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ, శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్తంగా హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్‌కి ఇన్వర్టర్ అందజేస్తున్నామన్నారు. శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, చిరంజీవి, ప్రగతి కుటుంబ సభ్యులు పయ్యావుల మురళి నాయుడు, కె ఆర్ ఎం, ప్రభాకర్ ఐటిఐ, రిటైర్డ్ ఎస్ ఏ ప్రభాకర్, వాచ్ షాపు రాము, వెంకటేశ్వరరావు, గోల్డ్ మల్లికార్జున, డిష్ నాగరాజు,తూపిలి యశ్వంత్, వెంకట్రావు, శంకర్ ,కృష్ణారెడ్డి హాస్పిటల్స్ సిబ్బంది మౌల పాల్గొన్నారు.

పల్లెల్లో అభివృద్ధి లేని సమావేశం మాకెందుకు..?

సర్వసభ సమావేశంలో సర్పంచులు

విశాలాంధ్ర-పుత్తూరు: స్థానికంగా ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ మునివేలు అధ్యక్షతన సర్వసభ్య సమావే శం జరిగింది. ఉత్తరపు కండ్రిగ సర్పంచ్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పట్నంలో అమ్మాల్సిన మద్యం పల్లెటూర్లో ఏరులై పారుతుందని దీంతో కూలీ నాలి పనులు చేయించుకొని ఆ డబ్బు మొత్తాన్ని చిన్న పెద్ద తేడా లేకుండా మధ్యానికే ఖర్చు చేస్తూ కార్మిక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు ఎక్సైజ్ శాఖ అధికారులు పల్లెల్లో తనిఖీలు నిర్వహించిన దాఖలు లేవని ఆరోపించారు గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉన్న తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు ముకుమ్మడిగా డిమాండ్ చేశారు ఇదే విషయంపై ఎంపీపీ మునివేలు మాట్లాడుతూ మండల సమావేశానికి ఎక్సైజ్ శాఖ అధికారులు రాకపోవడం వలన బాధ్యతరహితిగా లేవని ఎదవ చేశారు. అలాగే పల్లెల్లో మౌలిక వసతులపై చర్చించారు కొద్దిపాటు వర్షానికి డ్రైనేజ్ శుభ్రత లేక దోమలు బెడదలు దుర్వాసన ఎదురుదెలుతుందని ఆవేదనా వ్యక్తపరిచారు ఇప్పటికైనా సంబంధించిన జిల్లా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఎంతైనా ఉందని హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పాలూరు లక్ష్మి మనోహర్‌కు నేదురుమల్లి నివాళి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి రూరల్ మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైయస్సార్సీపి నాయకులు పాలూరు లక్ష్మి మనోహర్ రెండు రోజుల క్రితం మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి సతీమణిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి వైయస్సార్సీపి పార్టీ అన్ని వేళల్లో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఫారెస్ట్ భూముల వెబ్లాండ్ అక్రమ నమోదులో ఆరుమంది రెవెన్యూ సిబ్బందిపై సస్పెన్స్ వేటు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం వానెల్లూరు ఫారెస్ట్ భూములకు సంబంధించి వెబ్లాండు అక్రమ నమోదులో స్థానిక రెవెన్యూ అధికారులు 6 మందిపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సస్పెన్స్ వేటు వేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో ఇంచార్జ్ ఆర్ఐ సురేష్, వానెల్లూరు విఆర్వో రాఘవేంద్ర, గ్రామసర్వేయర్ వెంకటేష్, కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ కన్నవరం పూర్వపు సచివాలయ వీఆర్వో భార్గవ్, సత్యవేడు పట్టణంలోని సచివాలయ పూర్వపు సిబ్బంది పూర్ణ చందునాయుడు ఉన్నట్లు స్థానిక తహసిల్దారు రాజశేఖర్ పేర్కొన్నారు. నెల్లూరు గ్రామంలో 197/1 లో 252.16 ఎకరాల ఫారెస్ట్ భూములు సంబంధించి వెబ్లాండ్ భూమాయాజాలంపై ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్లో వీరిపై కేసులు నమోదు చేయడంతో పరిపాలన సౌలభ్యంలో భాగంగా జిల్లా అధికారులు వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీంతోపాటు అప్పటి తహసిల్దారు రామాంజనేయులు కూడా సస్పెన్ష్కు గురైనట్టు సమాచారం. ఇప్పటికే ఈ భూమయాజాలంపై స్థానిక పోలీస్ అధికారులు విచారణ ప్రక్రియ కొనసాగుతోంది.

నేడు వెంకటగిరికి మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర-వెంకటగిరి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ గౌరవ గవర్నర్‌కు అందజేసే కోటి సంతకాల కరపత్రం, వర్క్ షాప్‌ను 5 శుక్రవారం ఉదయం 9.30 గంటలకు స్థానిక నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్‌లో జరుగు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విచ్చేయనున్నారు. కావున నియోజకవర్గంలో వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల నాయకులకు, పాల్గొనాలని కోరారు.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి పై దాడి బాధాకరం

తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర-గూడూరు: సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తున్నామని దేశవ్యాప్తంగా దళితులపై దాడులు ఎక్కువైపోయాయని కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ పాల్గొన్నారు న్యాయమూర్తి దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ ఎంపీ చింతామోహన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని హర్యానాలో ఎస్సీ డీజీపీ వేధింపులు తట్టుకోలేక లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నేటి టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు కూడా రావడంలేదని జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్యులకు ఏమి ఉపయోగం లేదని కేవలం ఉన్నత వర్గాలకు మాత్రమే లాభం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం చేసిన దుగరాజ పట్టణం పోర్టు నిర్మించి ఉంటే ఈ ప్రాంతంలో లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీతో సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ ఆదేశాలు మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్ర మంను పట్టణ పార్టీ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డు, ఏ.జి కాలనీలో బూత్ ఇంచార్జ్ చెంచయ్య ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని డోర్ టు డోర్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర వన్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కుడుకుప్పం షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్య రాష్ట్ర ప్రజలకు సుమారు రూ.8 వేల కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గాయని.తద్వారా ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వానికి వచ్చే రాబడిని కాదనుకుని కేవలం ప్రజలకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా ఇది వరకు ఉన్న 5%,12%18% 28% శ్లాబులను సవరించి 5% 18% శ్లాబుల క్రింద తీసుకురావడం జరిగిందన్నారు. జీఎస్టీలో శ్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి పూర్తిగా మినహాయించారన్నారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా ప్రీమియంపై 18 శాతం ఉన్న జీఎస్టీ సున్నా శాతం అయిందన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్ధిని ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అన్ని శాఖల అధికారులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కూటమి నేతలు కూడా సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ఇంటింటికీ తీసుకెళ్లేలా కరపత్రాల ద్వారా నగర ప్రజలకు విస్తృత అవగాహన కలిగిస్తున్నారన్నారు. సూపర్ జీఎస్టీ అనేది కేంద్రం పేద, మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన దసరా, దీపావళి కానుకగా మరోసారి అభివర్ణించారు. కేంద్రం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ 2.0 అమలుతో ప్రజలకు ఊరట లభిస్తోందని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి డైరెక్టర్ ఉమాశంకర్ రెడ్డి,ఎస్టీ సెల్ నాయకులు లోకేష్, హేమాద్రి, అర్జునయ్య, మహేష్, సుప్రియ, గౌరీ, కవిత, మంజుల, పెరుమాళ్, లక్ష్మనాయుడమ్మ, వసంతమ్మరాములమ్మ, ధనమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి ప్రజలకు ఎల్లప్పుడూ వైద్య సేవలు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూచించారు.

శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో..

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఉదయం 5 గం.లకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, శాత్తుమొర నిర్వహించారు. తదుపరి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా గోడలకు (లేపనం) పూశారు. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి పరకామణి (హుండీ లెక్కింపు) జరిగినది. 102 రోజులకు గాను రూ"59,79,520/-లు నగదు, బంగారం :-048 గ్రా, వెండి:-069 గ్రా మరియు విదేశీ కరెన్సీ:- డాలర్స్-185 సింగపూర్ డాలర్ -15, ధీరామ్స్-30, సౌదీ రియాల్స్-15,సెంట్రల్ బ్యాంక్ -1/2 దినార్,నేపాల్ రూపాయి-10, ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి మహిళా సేవా సమితి సభ్యులు మరియు శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి భక్త బృందం, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, పోలీసు శాఖ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది, గూడూరు, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ సమక్షంలో లెక్కింపు పూర్తి చేయుట జరిగినది.

శ్రీ కళ్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు అంకురార్పణతో ప్రారంభం

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాల లో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు ఆచార్య ఋత్విక్వరణం, జరిగింది. సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం (అక్టోబరు 17వ తేదీన) ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రెండే శ్లాబులు.. అన్ని వర్గాలకు లాభాలు

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- చిత్తూరులో జీఎస్టీ అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర -చిత్తూరు: జీఎస్టీ శ్లాబులను రెండుకు తగ్గించడం వల్ల అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్అన్నారు. దీనివల్ల ఏటా సుమారు రూ.8వేల కోట్ల పన్ను ఆదా అవుతుందని చెప్పారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ప్రాంతీయ రవాణాశాఖ ఆధ్వర్యంలో చిత్తూరులో నిర్వహించిన భారీ వాహన ర్యాలీని కలెక్టరేట్ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆర్టీవో కార్యాలయం నుంచి చిత్తూరు పట్టణంలో గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మోటార్ సైకిల్ నుంచి కార్లు, వ్యాన్లు, ట్రాక్టర్ల వరకు అన్ని రకాల వాహనాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ర్యాలీలో ప్లకార్డులను ప్రదర్శించి, జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీని నాలుగు నుంచి రెండు శ్లాబులకే కుదించి, సుమారు 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబులోకి చేర్చడం వల్ల పన్నులు భారీగా తగ్గుతాయని చెప్పారు. ముడిసరుకుపై కూడా పన్నులు తగ్గడం వల్ల ఆయా వస్తువుల ధరలకు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా, మందుల ధరలు కూడా భారీగా తగ్గుతాయని చెప్పారు. తగ్గిన జీఎస్టీ లాభాలను ప్రజలకు తెలియజెప్పేందుకు జిల్లా అంతటా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రవాణా లాజిస్టిక్స్ పరంగా జి ఎస్ టి 2.0 ద్వారా కలిగిన ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం డిటిసి కార్యాలయం నుండి గాంధీ విగ్రహం కూడలి వరకు ఏర్పాటు చేసిన వాహనాల ర్యాలీలో భాగంగా చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ స్వయంగా ట్రాక్టర్ నడిపారు.ర్యాలీ అనంతరం ఎం ఎల్ ఏ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ లో భాగంగా పలు ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రవాణా లాజిస్టిక్స్ పరంగా జి. ఎస్. టి 2.0 ప్రయోజనాల పై అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. సామాన్య ప్రజలకు జి ఎస్ టి 2.0 ద్వారా సవరించిన పన్ను విధానం ద్వారా నిత్యవసరాలు, పాలు, పెరుగు, ఇంటి సరుకులు కొనుగోలులో కనీసం రూ. 2 వేల నుండి గరిష్ఠంగా రూ.5 వేల వరకు ఆదా అవుతున్నదన్నారు. చిన్న వాహనాల కొనుగోలు ద్వారా సుమారు ఒక లక్ష రూపాయల నుండి ఖరీదైన వాహనాలకు దాదాపు రూ.50 లక్షలు తగ్గుతుందన్నారు. పన్నుల విధానాన్ని సవరించి సామాన్య ప్రజలకు మేలు కలిగించిన భారత ప్రధాని నరేంద్ర మోది కి ధన్యవాదాలు తెలిపారు. గృహోపకరణాలు, ఫ్రిడ్జ్, మిక్సీ, గ్రైండర్ లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యావసరాల ధరలు తగ్గడం తో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారన్నారు. డి టి సి మాట్లాడుతూ జి ఎస్ టి 2.0 వాహనాల ధరలు, రవాణా విడి భాగాలు, ఇన్సూరెన్స్ మొదలైనవి ధరలు తగ్గాయని, ఇది సామాన్యులకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చూడ ఛైర్మన్ కఠారి అనురాధ, మాజీ ఎం ఎల్ సి రాజసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌కు దిక్సూచి.. జాతీయ విద్యా విధానం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా నియమితులైన ప్రొఫెసర్ తాతా నరసింగా రావును గురువారం అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘం (ఏబీఆర్ఎస్ఎం) ప్రతినిధులు, జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంతా లక్ష్మణ్ జీ సమక్షంలో కలిసి అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ నరసింగా రావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా నియమితు లవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, విశ్వవిద్యాలయాన్ని పరిశోధన, విద్య, ఉపాధి, నైపుణ్యం వంటి రంగాల్లో అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా భారత విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలిగే విధంగా శిక్షణ, ఉపాధి, నైపుణ్యాలను పొందగలరని చెప్పారు. ఈ దిశగా ప్రతి విశ్వవిద్యాలయం చురుకుగా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా కేంద్రం ప్రవేశపెట్టిన అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా దేశంలోని ఉన్నత విద్యా సంస్థల పరిశోధనాభివృద్ధికి లక్ష కోట్లు కేటాయించిందని, ఈ నిధులను పొందేందుకు ప్రతి విశ్వవిద్యాలయం వినూత్న రీసెర్చ్ ప్రపోజల్‌లతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి రూసా పథకం కింద ప్రతి విశ్వవిద్యాలయానికి దాదాపు రూ.100 కోట్లు తరగతి గదులు, ప్రయోగశాలలు, వసతి గృహాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించబడుతున్నాయని, ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి. రామిరెడ్డి, కోశాధికారి ప్రొఫెసర్ ఎం. రాజశేఖర్, ఇంజినీరింగ్ విభాగ కార్యదర్శి డాక్టర్ ఎన్. బాలసుబ్రమణ్యం, టీటీడీ విద్యాసంస్థల కన్వీనర్ డాక్టర్ ఎం. పద్మావతమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి.వి. రమేష్ బాబు, ఇంటర్మీడియట్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రియ వర్ధన బాబు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.